

# మనం



## అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

ఆదివారం | ఫిబ్రవరి 12 | 2023 | పేజీలు 07





ఎవరికి వారే బహిరంగ వసూళ్లు...

నగరపాలకలోని టౌన్ ప్లానింగ్ విభాగం.. ఏసీబీ అధికారులు రైడ్ చేసిన అప్పటి దృశ్యం

# అనంత ప్లానింగ్‌లో... ఏటా రూ. 100 కోట్లు బొక్కేస్తున్నారు!!



## పెద్ద మొత్తాల కోసం 14 శాతం పన్ను లేకుండా అనుమతులు...

- ఏ..అను'మతులు లేనివి వందల సంఖ్యలో
- విచ్చలవిడిగా అనధికారిక సెల్లార్లు, పలుచోట్ల అదనపు నిర్మాణాలు
- నగరంలో నూటికి 90 శాతం నిబంధనలకు విరుద్ధమే
- పైపైకే మే..తు గాంభీర్యం ప్రదర్శనలో ఓ ముఖ్య ఉన్నతాధికారి
- తమకు సంబంధమే లేదన్నట్లుగా ముఖ్య పాలకులు
- కీ(లు)బొమ్మలుగా వార్డు ప్లానర్స్..
- చక్రం తిప్పుతున్న పలువురు జూనియర్ ఎల్‌టిపీలు...
- మామూళ్ల ఆరోపణలు మామూలే అన్నట్లుగా దర్యాప్తు సంస్థల వ్యవహారం...

ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ప్రతి సంక్షేమాన్ని దరిచేస్తున్నారు. అదేవిధంగా ఆయన సైన్యంగా భావించబడే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి గడపగడపకు తిరుగుతూ జనంలో మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. అయితే అనంతలోని ఆ కొందరు అక్రమ సంపాదనే లక్ష్యంగా, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే పరమావధిగా అనంత నగరపాలక సంస్థలోని ప్లానింగ్ విభాగాన్ని మార్చేస్తున్నారు.

03

14 శాతం పన్ను లేకుండా గుత్తి రోడ్డు ఎన్టీఆర్ మార్గ్ టర్నింగ్ లో ఉన్న ఈ కమర్షియల్ భవంతి నుండి అక్షరాలా రూ.6 లక్షలు అక్రమ వసూళ్లు..






07

## ఏళ్ల కల... నెరవేరిందిలా..!!

పాతికేళ్ల నిరీక్షణకు తెర

సర్కిల్ ఆఫీస్ రీ ఎంట్రీ

ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే

త్వరలో ముహూర్తం ఖరారు

## షాదితోఫా తో ముస్లిం కుటుంబాలకు అండగా నిలిచిన జగనన్న - మేయర్ వసీం.

05





హద్దు అదుపు లేకుండా...

# అక్రమంగా మట్టి తరలింపు..!

- చోద్యం చూస్తున్న అన్ని శాఖల అధికారులు..

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 11, మనం న్యూస్ : మండల కేంద్రంలోని సిద్ధరాంపురం చెరువులో గత కొన్ని నెలలుగా అక్రమ మట్టి రవాణా బహిర్గతంగా సాగుతోందని సిద్ధరాంపురం గ్రామంలోని ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు, సంబంధిత ఉన్నత అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పెద్దపెద్ద వాహనాల్లో అది కూడా చాలా వేగంగా వెళుతున్నాయని పలువురు స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

మిగతా 02 ▸▸

- యూజీసీ పర్మిషన్స్ అండర్ ప్రాసెస్ లో ఉండగానే అక్రమంగా లక్షలాది రూపాయలు వసూలు...
- బెస్ట్ యూనివర్సిటీ నీ టర్మినేట్ చేయండి
- విద్యార్థి మనోహర్ ఆత్మహత్యపై చర్యలకు ప్రభుత్వమే చొరవ చూపాలి





## విద్యార్థులను వేధింపులో ఆ యూనివర్సిటీ బెస్ట్.... విద్యా ప్రమాణాలు నాణ్యతలో వరెస్ట్...

గోరంట్ల ఫిబ్రవరి 11, మనం న్యూస్ : అక్రమంగా ఫీజులు వసూలు చేయడంలో ఆ యూనివర్సిటీ బెస్ట్ కాదు వరెస్ట్ అని చెప్పుకునే స్థాయికి చేరిపోయింది. ఫీజుల కోసం అభం శుభం తెలియని ఓ నిరుపేద మనోహర్ చావుకు ఈ యూనివర్సిటీ యాజమాన్యమే కారణమని స్పష్టంగా తెలుస్తోంది. ఆ విద్యార్థి మరణవాంగ్మూలం లోనూ ఇదే స్పష్టంగా రాసి తెలియజేశాడు. కేవలం ఫీజుల కోసమే తనను వేధించారని, ఈ ఫీజుల వేధింపులు తాళలేక తాను తనువు చానిస్తున్నారని తోటి స్నేహిత విద్యార్థులతో చెప్పుకున్నట్లు తెలిసింది. ఈ సంఘటనకు కారకులను చేస్తూ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ చిత్రరాయి సెల్వన్, రాజన్న లను వెంటనే అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు నిరసనలతో డిమాండ్ కూడా చేశారు.

02

# విద్యార్థులను వేధింపులో ఆ యూనివర్సిటీ బెస్ట్.... విద్యా ప్రమాణాలు నాణ్యతలో వరెస్ట్...







అక్రమ ఫీజులు చెల్లించలేక ఆత్మహత్యయత్నం చేసుకున్న మనోహర్

మొదటి పేజీ తరువాయి

గోరంట్ల లో ఉన్నటువంటి బెస్ట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ యాజమాన్యం అధిక ఫీజుల పేరుతో విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నారని అందుకే 4th ఇయర్ చదువుతున్నటువంటి మనోహర్ అనే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడంతో యూనివర్సిటీ విద్యార్థులు క్లాసులు బైకాట్ చేసి గేటు ముందు బయటాయించి డిప్యూటీ వైస్ ఛాన్సర్ చిత్రరాయి సెల్వన్, డీన్ రాజన్న లను వెంటనే అరెస్టు చేయాలని యూనివర్సిటీలో అక్రమంగా వేస్తున్న ఫైన్స్ నీ వేయకుండా రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లం రాజేంద్రప్రసాద్, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి మాట్లాడుతూ బెస్ట్ యూనివర్సిటీ యాజమాన్యం యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా గుర్తింపు ఇవ్వకుండానే అండర్ ప్రాసెస్ లో ఉండగా అక్రమంగా అగ్రికల్చర్ కోర్సు కు 4 లక్షల ప్యాకేజీని 9 లక్షలు ఇవ్వాలని విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు ప్రతి సెమిస్టర్ ఫీజును 300 నుండి 800 నుండి 1200 వరకు పెంచి అక్రమంగా డబ్బులు దండుకుంటున్నారని అన్నారు. అధిక ఫీజులు ఎందుకని ప్రశ్నించిన వారిని యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సర్ చిత్తరాయి సెల్వన్ తన సిబ్బంది గంగరాజు రాజన్న అర్చన చిదానందం ల తో కలిసి పదిమంది విద్యార్థులను సస్పెండ్ చేయడం, సెమిస్టర్ ఫీజు 50 రూపాయల కట్టకపోయినా 5000 రూపాయలు నుండి 70 వేల రూపాయలు వరకు ఫైన్ వేయడం లాంటి నిర్ణయాలు యాజమాన్యం తీసుకోవడం వల్ల విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు ఇబ్బందులకు గురికావడం జరుగుతోందని అన్నారు. కొంతమంది ఒరిజినల్ సర్టిఫికెట్లని యాజమాన్యం మాయ చేసి మీరు బోర్డులో తెచ్చుకోండి అని చేతులు దులుపుకుంటున్నారన్నారు .గతంలో ఈ సంస్థలో అనేక సమస్యలు ఉన్న కారణంగా తాము గతంలో కూడా సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదన్నారు. విద్యార్థుల ఇప్పటికైనా కలెక్టర్ గారు స్పందించి ఈ బెస్ట్ యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సిఐ సుబ్బారాయుడు గారు జోక్యం చేసుకొని యూనివర్సిటీ యాజమాన్యంతో చర్చలు జరిపి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మూడు రోజుల సమయం ఇవ్వాలని యాజమాన్యం కోరడంతో విద్యార్థులు తరగతులకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కార్యదర్శి శశి నాయకులు రాజేష్, సాయి రామాంజనేయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# హద్దు అదుపు లేకుండా... అక్రమంగా మట్టి తరలింపు..!



ఈ వాహన రాకపోకల వల్ల ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని సిద్ధరాంపురం గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్టు తెలిసింది. మట్టి మాఫియా తో కొంతమంది ప్రభుత్వ అధికారులు చేతులు కలిపి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కొంతమంది బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. అంతేకాకుండా పైసల కోసం ప్రభుత్వ అధికారు లు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు తోడ్పాటు అందిస్తున్నారని ఆరోపణలు రావడం చాలా సిగ్గుచేటనే గ్రామంలోని కొంతమంది ప్రజల భావన. కొన్ని నెలలుగా ఒకే వ్యక్తి చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తుంటే అడ్డుకోవాల్సిన అధికారులకు ఇప్పటివరకు తెలియకుండా ఉందా అని అనుకోవాలా, యదేచ్ఛగా చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తుంటే అడ్డుకోవాల్సిన ప్రభుత్వ అధికారులు కనీసం అటువైపు వెళ్లకుండా ఉండడం విడ్డూరంగా ఉందని అంతేకాకుండా మట్టి మాఫియా నేత నుండి భారీగా పైసలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళుతున్న ఏమో అని గ్రామంలోని కొంతమంది తండోపతండాలుగా చర్చించుకుంటున్నారు, సహజ సంపదను ఇలా ఎవరు పడితే వారు అడ్డగోలుగా దోచుకుంటుంటే అదుపు చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరించడం సరైన పద్ధతి కాదు అని కొంతమంది గ్రామ ప్రజలు చర్చించుకోవడం ఇక్కడ మరో విడ్డూరం. మనం లోతుగా అన్వేషిస్తే కొన్ని నమ్మరాని నిజాలు తెలిసాయి ఏమిటంటే అక్రమంగా తరలిస్తున్న ఈ మట్టి మాఫియా నేతకు పోలీస్ వ్యవస్థలో ఒకరిద్దరూ ఈయన బంధువుల సహాయ సహకారాలు ఉన్నాయని మనం అన్వేషణ లో తెలిసిన అక్షర సత్యం. ఎవరా వ్యక్తులు అన్నది అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించే సమాచారంతో వచ్చే కథనంలో పాఠకులకు తెలియజేస్తామని మనవి.

# శాంతియుత వాతావరణంలో... ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సహకరించాలి.

## రాజకీయ పార్టీల ప్రతినిధులకు - జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్



పుట్టపర్తి,ఫిబ్రవరి 11, మనం న్యూస్ :

జరుగబోవు ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూలు విడుదలయిన నేపథ్యంలో.. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాయలసీమ జిల్లాల్లో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి 5 స్థానాలకు గాను ఎన్నికల నిర్వహణకు ఈ నెల 9న ఎన్నికల కమీషన్ ప్రకటన విడుదల చేసిందన్నారు. వెంటనే జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా, సజావుగా ఎన్నికలు జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించా లన్నారు. భారత ఎన్నికల సంఘం పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ మేరకు ఈ నెల 16 నుండి 23 వరకు నామినేషన్ల స్వీకరణ, 24న పరిశీలన, 27న నామినేషన్ల ఉపంసహణ జరుగుతుందన్నారు. మార్చి 13న పోలింగ్ జరుగుతుంద న్నారు. మార్చి 16న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను మార్చి 21లోగా పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అంతేకాక ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీ సాయంత్రం వరకు వచ్చే ఓటరు నమోదు దరఖాస్తులను మాత్రమే స్వీకరించడం జరుగుతుందన్నారు. వాటిని పరిశీలించి ఓటింగ్ నాటికి తుది జాబితాలో చేర్చడం జరుగుతుందన్నారు. అందులో కూడా ఆన్ లైన్ ద్వారా వచ్చే దరఖాస్తులను మాత్రమే స్వీకరించడం జరుగుతుందన్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైన నాటి నుండి మోడల్ కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరూ ఉల్లంఘించరాదన్నారు. ఈ ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ఆయా పార్టీల నేతలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్ల వద్ద అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించడంతో పాటు, సున్నితంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి ఏ. రమణారెడ్డి, బిజెపి ప్రతినిధి జ్యోతి ప్రసాద్ సిపిఐ నాయకులు గంగాధర్, వెంకటేష్, టిడిపి నాయకులు ఆదినారాయణ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# టిప్పర్ ఢీకుని ఒకరు మృతి మరొకడు అస్పత్రిపాలు

## - సంఘటన స్థలం చేరుకుని నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

అమరాపురం,ఫిబ్రవరి 11,మనంన్యూస్:

అమరాపురం మండల పరిధిలోని హేమావతి చెరువుకట్ట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం టిప్పర్ ఢీకొనడంతో ఒకరు సంఘటన స్థలంలోనే మృతి చెందగా మరొకడు అస్పత్రి పాలైన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలాఉన్నాయి. మండలంలోని బసవనపల్లి పంచాయతికి చెందిన హనుమంతనపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంలో హేమావతికి వెళుతుండగా రోడ్డు పనులు నిమిత్తం ఓ టిప్పర్ ద్విచక్ర వాహనం ఢీ కునడంతో సంఘటన స్థలంలోనే ఓ యువకుడు మృతి చెందగా,మరొకడి పరిస్థితి సీరియస్ కావడంతో 108 ప్రభుత్వ అంబులెన్స్ కి సమాచారం అందించి అతనిని అస్పత్రికి తరలించారు. సంఘటన స్థలం చేరుకున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న: శనివారం హేమావతి చెరువుకట్ట సమీపంలో టిప్పర్ ద్విచక్ర వాహనాలు ఢీకుని ఒకరు మృత్యువాత పడగా మరొకరి పరిస్థితి విషమంగా నెలకున్న సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జీ మద్దనకుంట ఈరన్న సంఘటన స్థలం చేరుకుని మృతునికి నివాళుఅర్పించారు. మరొకడిని అస్పత్రికి తరలించడంలో తనవంతు బాధ్యతగా శ్రమించినట్లు స్థానికులు తెలిపారు. స్థానిక పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలి.. - డి.ఎం. అండ్. హెచ్. ఓ.డాక్టర్ కృష్ణారెడ్డి.

ధర్మవరం. ఫిబ్రవరి 11 మనం న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు తప్పనిసరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డి.ఎం. అండ్. హెచ్.ఓ. కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం ధర్మవరం డివిజన్లోని 9 మండలాల మెడికల్ ఆఫీసర్లు,ఏఎన్ఎం లు,సూపర్వైజర్లతో అయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడు తూ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలన్నారు. హై రిస్క్ గర్భవతుల కేసులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రు లకు రెఫర్ చేయాలన్నారు. ఎప్పటికప్పుడు గర్భవతుల పేర్లు నమోదును చేయాలని, చిన్నపిల్లలకు టీకాలు, గర్భవతులకు వైద్య పరీక్షలు, అనేమియా పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రోగ నిర్ధారణ బట్టి వైద్య చికిత్స లు అందించాలన్నారు. ప్రజల నుండి ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధులను ముందుగానే పసిగట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తగిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల తగిన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు ఏఎన్ఎంలు, సూపర్వై జర్లు, మెడికల్ ఆఫీసర్ లే కీలకపాత్రగా, బాధ్యతగా, విధులు నిర్వర్తించాల న్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జ్వరాల నమోదును చేస్తూ, వారికి తగిన చికిత్సలు అందించే విదంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎన్ హెచ్ ఓ.. డాక్టర్ సెల్వి సాల్మాన్, డివిజన్లోని 9 మండలాల మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.



కళ్యాణదుర్గం రోడ్డు స్టేట్ బ్యాంకు పక్కనే.. అనధికారిక సెల్లార్ లో, అను' మతులు' లేని షాపు రూములు.. దీని నుండి అక్షరాల రూ,5 లక్షలు అక్రమ వసూళ్లు




గుత్తి రోడ్డు లోని బ్యాంకుల ఎదురుగా మున్సిపాలిటీ ఓపెన్ స్థలంలో 22.5 సెంట్లలో బహుళ అంతస్తులు నిర్మించుకోవడానికి గాను ఓ ముగ్గురికి ముడుపుల రూపేనా అక్షరాల అర కోటి



కమలానగర్ లో మధుమేస్ పక్కన... అనుమతులు లేకుండా షాపులు



ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సెంట్రల్ పార్క్ స్థలంలో అంబటికి అక్రమంగా నిర్మాణ అనుమతులు ఇచ్చినందుకు అక్షరాల రూ 20 లక్షలు ఓ పై ముఖ్య అధికారికి ముడుపులు




గుత్తిరోడ్డులోని బ్యాంకుల ఎదురుగా ఉన్న మున్సిపల్ ఓపెన్ స్థలం సర్వే నెంబర్ 2095లోని 22.5 సెంట్లు అప్పటి ఆర్డీవో హుస్సేన్ సాహెబ్ ధ్రువీకరించి ఇచ్చిన పత్రం



మున్సిపల్ కార్యాలయం వెనకవైపు ప్రభుత్వ స్థలంలో మూడో అంతస్తు అప్పట్లో షెడ్డుకు నిర్మాణం తీసుకొని ఇలా అక్రమంగా

# అనంత ప్లానింగ్‌లో...


# ఏటా రూ.100 కోట్లు బొక్కేస్తున్నారు !!




**అనంతపురం లీగల్ ఫిబ్రవరి 11, మనం న్యూస్:**

ఈ విభాగం లో ఇద్దరు ఏసీపీలు (అసిస్టెంట్ సిటీ ప్లానర్లు), ఒక టిపిఎస్, ఇద్దరు బిల్డింగ్ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. వాస్తవంగా ఉండాల్సిన సిబ్బంది కంటే తక్కువే ఉన్నారు అయితే. సిబ్బంది కొరత అని చెప్పడానికి వీల్లేదు. నగరంలోని 70 కి పైగా ఉన్న సచివాలయాల్లో 60 మందికి పైగానే వార్డ్ ప్లానర్స్ కూడా ఉన్నారు. ప్రభుత్వం సైతం ఉడుకు రక్తానికి 'వార్డు ప్లానర్స్' ఉద్యోగులుగా అవకాశం ఇచ్చింది. వారు సైతం ప్రభుత్వం ఇచ్చిన అవకాశానికి తగ్గట్టుగానే విధులు నిర్వహించి అందరి చేత శభాష్ అనిపించుకుందామని మొదట్లో ఎంతో ఆరాటపడ్డారు. అయితే వారి ఆశలు ఆదిలోనే తుంచి వేయబడ్డాయని, ఇక్కడి ధనదాహానికి, అవినీతి ప్రవాహానికి తాళలేక తానా అంటే తందానా అనట్లుగా తయారైపోయింది పాపం వారి వ్యవహారం. నగరపాలక లోని ప్లానింగ్ అధికారులు, ఆ పై అధికారి వ్యవహారం అదేదో సామెత చెప్పినట్లుగా... తిక్కల వాడు తిరునాళ్లకు వెళితే ఎక్కదిగా సరిపోయిందట అన్నట్లు చేయాల్సిన పనులు వదిలిపెట్టి చేయకూడనివి కేవలం సొంత లాభం కోసమే చేస్తున్నారు. వీరి ధన దాహం ఫలితం వెరసి **అక్షరాల ఏటా రూ, 100 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి** పడుతుందంటే నమ్మక తప్పదం లేదు. మనం దినపత్రిక ఒక టీం గా చేసిన నిశిత పరిశీలనలో **ఎన్నో విషయాలు ఇలా వెలుగులోకి వచ్చాయి...**

అనంత నగర పాలకలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమ వసూళ్ల దందా రోజురోజుకు పెరిగిపోతుంది. ఒక్కో రకమైన నిర్మాణాలకు ఒక రకమైన రేటును ఇక్కడ ఫిక్స్ చేసుకున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. అదనపు నిర్మాణాలు, అనధికారిక సెల్లార్లు, అనధికారిక సెల్లార్లో షాపు రూములు, ఏ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే మరో రేటు, 14% పన్ను లేకుండా మినహాయింపు ఇస్తే అందులో సగం ఇలా మొత్తానికే ఎసరెట్టి ప్రభుత్వ ఖజానాకే కన్నం పెడుతున్నారు. అనంతనగరంలోని 50 డివిజన్లో ఏ డివిజన్ తీసుకున్న నూటికి 90 శాతం నిబంధనలకు విరుద్ధంగా ఏర్పడుతున్న నిర్మాణాలే. **పక్కా ప్రణాళికతో ఏ ఫైల్ ఎవరికి పోవాలి.** ఒక భవన నిర్మాణ అనుమతి పొందాలంటే ఇక్కడ చాలా కష్టమే. అది కూడా ఒక ఫైలు ఏ అధికారి అండి ఏ అధికారికి పోవాలన్నది కూడా ముందుగానే ఫిక్స్ చేసుకుంటారని తెలిసింది. వాస్తవానికి నగరపాలక సంస్థలో ఇద్దరు ఏసీపీలు ఉంటే ఒకరికి పూర్తిగా ఫైల్స్ పోతూ మరొకరికి ఒక్కటి కూడా పోకపోవడమే ఇక్కడ గమనార్హం. ఇది అవునో కాదో దర్యాప్తు సంస్థల్లోని నిజాయితీ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే వారి లాగిన్స్ లోని ఫైళ్లను పరిశీలిస్తే నిజం రెపపాటులో తెలిసిపోతుంది. అయితే ఒక ప్రముఖ దినపత్రికలో ఓ చిన్నపాటి రెండు కథనాలు వచ్చాయనే కారణంతో సంబంధం లేని అధికారులకు సైతం మెమోలను జారీ చేసి, ప్లానింగ్ డైరెక్టర్ కు ఫిర్యాదు కూడా ఇక్కడి ఓ ముఖ్య అధికారి చేశారని తెలిసింది. ఇక్కడ జరుగుతున్న అవినీతిపై డిఎంఏ స్థాయి అధికారులు దృష్టి పెడితే ఇక్కడి ముఖ్య అధికారిపై కూడా చర్యలు తప్పవన్నది మనం వాదన. అది ఎలా అంటే అనుమతులు లేని భవంతులపై చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేసే ఆ ముఖ్య అధికారి, నోట మాట కాకుండా లిఖితపూర్వకంగా ఆదేశాలిస్తే మేమెందుకు చర్యలు తీసుకోము అంటున్నారు ఇక్కడి పలువురు ప్లానింగ్ అధికారులు. **ఎవరికి వారే అందిన కాడికి** అనంత నగరంలో వారు వీరు అనే తేడా లేకుండా కొందరు మినహా పలువురు కార్పొరేటర్లు, ప్లానింగ్ అధికారులు ఎవరికి వారే అందిన కాడికి అనుమతులు లేని భవంతుల వద్ద అక్రమ వసుళ్ళకు పాల్పడుతూ అనధికారిక కట్టడాలను ప్రోత్సహిస్తున్నారన్నది వినికిడి. కొన్ని సందర్భాల్లో ఇక్కడి కొందరు ప్లానింగ్ అధికారులు ఏకంగా పైనుండి కిందిస్థాయి పాలకులు, అధికారుల పేర్లను, దర్యాప్తు సంస్థల అధికారులను సైతం ఈ అక్రమ వసూళ్లకు తెగ వాడేస్తున్నారని తెలిసింది.



బస్టాండ్ ఎదురుగా ఉన్న సెంట్రల్ పార్క్ స్థలం సర్వేనెంబర్ 175/5లోని 6.6సెంట్స్ లో గిఫ్ట్ డీడ్ కింద ఇచ్చిన స్థలంలో అంబటి నిర్మాణాలు

**దర్యాప్తు సంస్థల అధికారులకు నెలమామూళ్లంటూ పుకార్లు** అవినీతి, అక్రమార్కులను గాళం వేసి పట్టే దర్యాప్తు సంస్థల అధికారులపై సైతం నెల మామూళ్ల ఆరోపణలు తప్పదం లేదు. గతంలో ఒక టీం గా దాదాపు 40 మంది ఏసీబీ అధికారులు నగరపాలక ప్లానింగ్ విభాగం పై తనిఖీలు నిర్వహించారు. అయితే వారి దర్యాప్తు నేటికీ కొనసాగుతూనే ఉన్న కారణంగా వారికి సైతం నెల మామూలు ఇస్తున్నామని ఇక్కడికి కొందరు అధికారులు మరింత అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని వినికిడి. ఇదే కాదు సుమీ విజిలెన్స్ పై కూడా ఆరోపణలు తప్పదం లేదు. వారు ఇటువైపు రారని, రాకుండా వారికి అందించాల్సినవి అందిస్తున్నామని కార్యాలయంలో కొందరు చర్చించుకోవడం మనం కట్టబడింది. ఇప్పటికైనా దర్యాప్తు సంస్థలతోపాటు డిఎంఏ స్థాయి అధికారులు ఈ ప్లానింగ్ విభాగంపై దృష్టి పెట్టి ప్రతియేటా రూ,కోట్లు ప్రభుత్వానికి పడుతున్న గండిని పూడ్చాలని పలువురు అనంత ప్రజానీకం, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగనన్న అభిమానులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగాణంలో పచ్చని చెట్లు దినోత్సవం



మడకశిర,ఫిబ్రవరి 11,మనంన్యూస్: హిందూపురంలోని డిఆర్ కాలనీలోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగాణంలో శనివారం పోస్టల్ అసిస్టెంట్ సి.నింగేశ్వర ఆధ్వర్యంలో పచ్చనిచెట్లు పెట్టి నీళ్లుపోసి చెట్లదినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 41వ శనివారం చెట్లు దినోత్సవం సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగాణంలో పచ్చని చెట్లు పెట్టడం జరిగిందన్నారు.చెట్లు లేనిదే మానవాళి లేదన్న నినాదాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి పచ్చనిచెట్లు పెంచే దిశగా కృషి చేయాల్సిందిగా లింగేశ్వర కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోస్టల్ సిబ్బంది,డిఆర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయండి

### ఎమ్మెల్సీ ఎన్నికలపై రివ్యూ నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి



కదిరి ఫిబ్రవరి 11 మనం న్యూస్: కదిరి శాసనసభ్యులు కార్యాలయం నందు శాసనస భ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి మరియు విసిఎన్ఆర్ఐ విద్యాసంస్థల చైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి మార్చి 13వ తేదీన జరుగు ఎమ్మెల్సీ ఎన్నికలపై కదిరి నియోజకవర్గ, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, మండల కన్వీనర్లు, జెసిఎస్ ఇంచార్జ్ లు మరియు సోషల్ మీడియా తో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులుగా వెన్నపూస రవీంద్రారెడ్డి మరియు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా ఎంవి రామచంద్రారెడ్డి ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేటి నుండే ఎన్నికల ప్రచారాన్ని గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సభ్యులను అఖండమైన మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.

# కర్నాటకకు తరలిస్తున్న 155.66 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.



**అనంతపురం. ఫిబ్రవరి 11 మనం న్యూస్ :**
జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్ఛార్జి ఎస్పీ కె. తిరుమలేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం విజిలెన్స్ డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి పర్యవేక్షణలో సి.ఐ. వి.వెంకటరమణ, డి. హిరేహాల్ సివిల్ సప్లైస్ డి.టి. రామాంజినేయులు, ఎం.ఆర్. ఐ.లు శనివారం అక్రమంగా తరలివెళ్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నారు.ఉదయం 6:00 గంటలకు అనంతపురము జిల్లా డి.హీరేహల్ మండల జాజిరికల్ టోల్ ప్లాజా వద్ద దాడులు నిర్వహించారు. అక్రమంగా రేషన్ బియ్యం తరలివెళుతున్న లారిని పట్టుకున్నారు.155.66 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంతో పాటు లారీ సీజ్ చేసారు.కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లాకు చెందిన వాహన డ్రైవర్ హబీబ్ బాషా, తుమకూరు జిల్లాకు చెందిన బియ్యం యజమాని జావెద్, వాహన యజమాని సయ్యద్ ఇంతియాజ్ బాషా లపై కేసులు నమోదు చేశారు. వీరు ప్రజా పంపిణీ బియ్యం సేకరించి కర్ణాటక రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలో బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించడానికి లారిలో అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసుల విచారణలో తెలింది.

## పాలవెంకటపురంలో ఉచిత వైద్యశిబిరం.

**బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 11మనం న్యూస్ :**
బ్రంహసముద్రం మండల పరిధిలోని పాలవెంకటపురం గ్రామంలో శనివారం నాడు మండల భారతీయ మానవహక్కుల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు రఘు యాదవ సహకారంతో అనంతపురం కిమ్స్ సవీర డాక్టర్ల అధ్వర్యంలో ఉచిత వైద్యం చేపట్టారు. సుమారు మూడువందల మందికి చికిత్స చేశారు. వీరిలో గుండె సంబంధిత జబ్బు కలిగిన పదకొండు మందిని అనంతపుర్ కు రిఫర్ చేశారు. ఈకార్యక్రమంలో సవిర డా.నాగరాజు, భారతీయ మనవహాక్కుల పరిరక్షణ సమితి జోనల్ ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రజియా బేగం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కావాలి ఈశ్వరయ్య, మండల అధక్షులు బుడిమేపల్లి అనిల్ సవెర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం




**ఉరవకొండ, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
జనసేన అధినేత పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, జిల్లా అధ్యక్షులు వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గంలో క్రియాశీలాక సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి గౌతమ్ కుమార్ మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశ పెట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి కార్యకర్తకి భరోసా కల్పించడానికి ప్రమాదవశాత్తు మరణించిన వారికి 5లక్షల భీమా చెక్కు, ప్రమాదంలో గాయపడితే 50 వేలు హాస్పిటల్ ఖర్చులు పార్టీ నుంచి సహాయం చేసేలా చూస్తారని తెలియజేశారు. క్రియ శీలక సభ్యత్వ కార్యక్రమం ఫిబ్రవరి 10 నుంచి 28 వరకు ఉంటుందని సభ్యత్వం కావలసిన వారు జనసేన పార్టీ ఉరవకొండ నందు సంప్రదించలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు అద్యక్షులు కేశవ్, విడపనకల్లు మండల అధ్యక్షులు గోపాల్, బెలుగుప్ప అద్యక్షులు సుధీర్, జనసేన నాయకులు రాజేష్, హారిశంకర్ నాయక్, తిలక్, సురేష్, గోపి, నారాయణ, తిప్పయ్య కార్యకర్తలు పాల్గొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం మూడవ విడత జనసేనపార్టీ క్రియాశీలక సభ్యత్వం కోసం కావలసినవి ఆధార్ కార్డ్, పాస్ ఫోటో, నామిని ఆధార్, 500 సభ్యత్వ రుసుము పర్మినెంట్ ఫోన్ నెంబర్‌తో జనసేన పార్టీ కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు.

# మహిళలు చైతన్యవంతులు కావాలి

**- కళ్యాణ ప్రగతి పక్ష అభ్యర్థి లక్ష్మి అరుణ పిలుపు**




**బళ్లారి, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి :**
మహిళలు తమ ప్రతిభతో అన్ని రంగాలలో సేవలు అందించి ప్రతిభావంతులుగా గుర్తింపు తెచ్చుకోవాలని, కళ్యాణ రాజ్య ప్రగతిపక్ష బళ్ళారి నగర అభ్యర్థి శ్రీమతి లక్ష్మి అరుణా గాలి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఒక హెూటల్లో ఏర్పాటు చేసిన మహిళ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు ఇళ్లకే పరిమితం కాకుండా, తమకున్న ప్రతిభను వినియోగించుకొని ఏదో ఒక రంగంలో విజయం సాధించాలన్నారు. తన భర్త మాజీ మంత్రిగాలి,జనార్దన్ రెడ్డి, బళ్ళారి సంపూర్ణ సమగ్ర అభివృద్ధి, అన్ని రంగాలలో మహిళలకు సముచిత స్థానం కల్పించడం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కనబడితే గాలి జనార్దన్ రెడ్డి ప్రధాన ధ్యేయంగా ఉన్నాయన్నారు. ఆయన కలలో సహకారం చేసేందుకు కోసం తాను శక్తికి మించి శ్రమిస్తానన్నారు. 2023 విధానసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను మహిళలు ఐక్యతతో విజయానికి పనిచేయాలన్నారు. అనంతరం మాజీ మంత్రిగారి జనార్దన్ రెడ్డి కుమార్తె బ్రాహ్మణి రాజీవ్ రెడ్డిమాట్లాడుతూ, బళ్లారి ప్రాంతాలలో సమాజానికి విశేష సేవలు అందించిన అల్లం సుమంగళమ్మ, శారద మళ బెన్నూర్, పోటీ చేసిన ప్రాంతంలో తమ తల్లి మొట్టమొదటి సారిగా రాజకీయ ప్రవేశం చేసి ఎన్నికల్లో దిగుతున్నారన్నారు. శ్రీమతి లక్ష్మీ అరుణను ఎన్నికల్లో మహిళలందరూ కలిసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గోనాళ, రాజశేఖర్ గౌడ, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవోదయలో సజావుగా సాగిన 9వ తరగతి ప్రవేశ పరీక్ష

**లేపాక్షి, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
జవహర్ నవోదయ విద్యాలయ లేపాక్షి ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో 2023-2024 విద్యా సంవత్సరానికి గాను 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం జిల్లా నలుమూలల నుంచి 714 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 714 మందికి గానీ 358 మంది అభ్యర్థులు మాత్రమే హాజరు అయ్యారని ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్విజిలేటర్స్‌కు శిక్షణ ఇచ్చామని పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ప్రినిపాల్ తెలిపారు. పరీక్షకు సహకరించిన వారందరికీ ప్రిన్సిపాల్ నాగరాజు ధన్యవాదాలు తెలిపారు.



## ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా విడుదల : ఆర్డీవో



**ధర్మవరం, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను విడుదల చేయడంతో ధర్మవరం నియోజక వర్గం ఓటర్ జాబితాను శనివారం ఆర్‌డిఓ తిప్పేనాయక్ విడుదల చేశారు. మూడు గ్రాడ్యుయేట్, రెండు టీచర్ ఎమ్మెల్సీ స్థానా లకు ఎన్నికలు జరుగనున్నాయి. ఉపాధ్యా య ఎమ్మెల్సీ స్థానాలకు కడప, అనంతపురం, కర్నూల్ జిల్లాలు కాగా పట్టభద్రుల విభాగం ఎమ్మెల్సీలకు కడప, అనంతపురం, కర్నూలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆర్డీవో తిప్పే నాయక్ నియోజకవర్గంకు సంబందించిన ఓటర్ల జాబితాను విడుదల చేసి వివరాలు వెల్లడించారు. నియోజకవర్గంలోని ధర్మవరం అర్బన్, రూరల్, బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి మండలాలలో పట్టభద్రుల ఓటర్లు 9,506 కాగా ఉపాధ్యాయ ఓటర్లు 612 ఉన్నాయన్నారు. ఈనెల 16న నోటిఫికేషన్ వెలువడుతుందని, మార్చి 13న పోలింగ్, 16న కౌంటింగ్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో 330 కేసులు పరిష్కారం

**- మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గీతావాణి**

**ధర్మవరం, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాజీ కాబడిన కేసులు మాత్రమే పరిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ్, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గీతావాణి మాట్లాడుతూ.. కక్షిదారులు, న్యాయవాదులు, పోలీస్‌శాఖ సహాయ సహకారాలతో ఈ జాతీయ మెగా అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. పలు కేసులలో రాజీ కావడం జరిగిందన్నారు. 330 కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. ఇందులో సివిల్ కేసులు 16 (3లక్షలు), గొడవ కేసులు 91, చెక్ బౌన్స్ కేసులు 8 (రూ.1,65,500), ఇసుక రవాణా కేసులు మూడు (రూ.20,000), బ్యాంకు రుణాల కేసులు 12 (రూ.3,20,900), జూదం, ఇతర కేసులు 200 (రూ.2,20,000) మొత్తం 330 కేసులు పరిష్కారం అయ్యాయన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు డివిజన్ పరిధిలోని పోలీసులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో చిగిచెర్ల సిఆర్పి మృతి

**- సంతాపం తెలిపిన ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం**

**ధర్మవరం, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
మండల పరిధిలోని చిగిచెర్ల జడ్పీ హైస్కూల్ కాంప్లెక్స్ సిఆర్పి సురేష్‌కుమార్ (43) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు 2014 నుంచి కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారు. పోతుకుంట బీసీ కాలనీలో నివాసముంటున్నారు. ఆకస్మికంగా గుండపోటు రావడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మృతుడి భార్య మాలతి అనారోగ్యంతో బాధపడుతోంది. మృతుడికి 12 నెలల కుమారుడు, పదేళ్ల కుమార్తె ఉన్నారు. ఎంఈఓ సుధాకర్ నాయక్, మండల సిఆర్పి, ఉపాధ్యాయ బృందం, తదితరులు చేరుకొని నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుబూతినందజేశారు. సిఆర్పి, ఉపాధ్యాయ బృందం కలిసి మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తామని ఎంఈఓ తెలిపారు.

# ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి



**గోరంట్ల, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
భారతీయ జన సంఘ మాజీ అధ్యక్షుడు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, భారతీయ జన సంఘంలో ఏకాత్మత మానవతావాదం సిద్ధాంతకర్త, పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలను పట్టణంలోని జిఎం శేఖర్ స్వగృహంలో భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పండిత్ దీన్ దయల్ ఉపాధ్యాయ చిత్రపటానికి మండల బిజెపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి పూలమాలవేసి మండల కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి బూదిలి సుదర్శన్ పాల్గొని పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గురించి కార్యకర్తలకు వివరించారు, ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి మేదర శ్రీనివాసులు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముంతాజ్, మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నజరుద్దీన్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, ఓబీసీ మోర్చా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ చిట్టా ఖగేంద్ర, చేనేత సెల్ జిల్లా కో కన్వీనర్ వెంకటాచలం, మండల ఓబీసీ అధ్యక్షులు లక్ష్మీనరసు, ప్రధాన కార్యదర్శి అచ్చు వెంకటేష్, యువ మోర్చా మండల అధ్యక్షుడు నరేష్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కాచర్ల హరీష్, వానవోలు బాలకృష్ణ, బండా శీన, నున్న అరుణ్, మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఉప్పర సమాజం శ్రీజయ మృత్యుంజయ స్వామికి ఘన సన్మానం



**బళ్ళారి, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి :**
రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ఓబీసీలకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కేటాయించాలని, రాజకీయ పార్టీలు ఉప్పార సమాజానికి విధానసభ ఎన్నికల్లో టికెట్ కేటాయించాలని, పోరాటం చేస్తున్న శ్రీ జయ మృత్యుంజయ స్వామికి, కర్నాటక రాష్ట్ర ఉప్పార మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సిద్దేశ్ కుమార్ ఊళ్లూరు ఘనంగా సన్మానించారు. బెలగావి జిల్లా అరబావి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆకాంక్షి భీమశి బి హంది గుంద, సైతం ఈ సందర్భంగా స్వామీజీ చేస్తున్న ఓబీసీ పోరాటానికి మద్దతు పలికారు. అలాగే ఉప్పార సమాజ ప్రముఖుడు బళ్లారి జిల్లాకు చెందిన, సిద్దేశ్ కుమార్ ఈ సందర్భంగా స్వామీజీని కలిసి శాలువా కప్పి, దండ వేసి ఘనంగా సన్మానించారు. స్వామీజీ మాట్లాడుతూ, ఉప్పార సమాజం, పంచమ సాలి సమాజం, భూమి నీరు లాంటివన్నారు. ఇవి రెండు ఎప్పటికీ విడిపోవని, రాష్ట్రంలో అధిక జనాభా ఉన్న ఉప్పార సమాజానికి రాజకీయసముచిత స్థానం కల్పించేందుకు, తమ సమాజం వారిక విధానసభ ఎన్నికల్లో టికెట్లు కేటాయించాలన్నారు.

రాజకీయ పార్టీలలో కొనసాగుతున్న తమ కులం నాయకులు సీట్లను దక్కించుకొని విశేష సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా స్వామీజీ సిద్దేశ్ కుమార్ కు, కండువాన కప్పి ఫల, పుష్పాలను అందించి ఆశీర్వదించారు.

# ఉరవకొండ గురుకుల పాఠశాలలో పరిశుభ్రత పాటించండి

**- ఎస్సీ, ఎస్టీ ప్రజాసమాఖ్య పార్లమెంట్ అధ్యక్షులు బి.రమేష్**

**ఉరవకొండ, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
ఉరవకొండ గురుకుల బాలికల పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని ఎస్సీ, ఎస్టీ, ప్రజా సమాఖ్య పార్లమెంట్ అధ్యక్షుడు బీ రమేష్ అన్నారు. టాయిలెట్లు క్లీనింగ్ లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పాఠశాల ఆవరణలో ఎంట్రన్స్‌లోనే డ్రైనేజీ కాలువ మురుగునీరుతో చెత్తాచెదారంతో నిండిపోయి ఉందన్నారు. దీని కారణంగా దోమలకు నిలయంగా విద్యార్థినిలు అనారోగ్యాలు పాలవుతున్నారన్నారు. పాఠశాలలోకి కోతులు, కుక్కలు రావడం వలన పిల్లలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఉదయం నుండి కరెంట్ లేకపోవడంతో విద్యార్థినిలు తాగునీరు కోసం గంటల తరబడి వేచి ఉండడం జరిగిందన్నారు.

బయట నుండి ఆటో ద్వారా నీటిని తెప్పించి వాటర్ బాటిల్లో విద్యార్థులు నింపుకొని దాహం తీర్చుకోవడం జరిగిందన్నారు. ఈ సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పీడీని, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్‌ని కోరుతున్నామన్నారు.



# ఏపీ ప్రజానాట్యమండలి క్యాలెండర్ ఆవిష్కరణ



**అనంతపురం, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
సీపిఐ అనుబంధం ఏపీ ప్రజానాట్య మండలి నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం ఆపార్టీ నాయకులు విడుదల చేశారు. ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప ఆధ్వర్యంలో కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ప్రజానాట్యమండలి జిల్లా ఇన్చార్జ్ రాజారెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. ప్రజా నాట్యమండలి ఆవిర్భావం కళల కోసం మాత్రమే కాదని అవినీతి ప్రభుత్వాలపై ప్రజలను చైతన్యవంతం చేయడానికన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేద వాడిపై పలు రకాల పన్నులు మోపుతూ అరకొర పథకాలతో మోసం చేస్తోందని ఘాటుగా విమర్శించారు. ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాలను పాటల ద్వారా ఎండగట్టి ప్రజలను ఉత్తేజ పరచాలని ప్రజా కళాకారులకు అయన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఒక కళాక్షేత్రం నిర్మించి ఉచితంగా సంవత్సరానికి 10 కళాప్రదర్శనలకు అవకాశం కల్పించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు గుత్తి రాందాస్, సీనియర్ కళాకారులు షఫీక్, రాజు, దప్పు గిరి, ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, లింగమయ్య, నాయకులు మల్లికార్జున, నాగప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత వైద్య సేవలు

**- వాసవి క్లబ్ ఆసుపత్రి చైర్మన్ కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు**



**ధర్మవరం, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
పేదలకు ఉచితంగా వైద్య సేవలందిస్తే ఎంతో సంతృప్తి కలుగుతుందని స్థానిక వాసవి క్లబ్ ఆసుపత్రి చైర్మన్ కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలోని కాయగూరల మార్కెట్ వద్ద గల వాసవి క్లబ్ ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 2005లో ఈ ఆసుపత్రిని ప్రారంభించామన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు లక్ష మంది రోగులకు ఉచితంగా వైద్య చికిత్సలను అందించడం జరిగిందన్నారు. రాబోవు కాలంలో వివిధ రకాల వైద్య నిపుణులతో కూడా శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో చర్మ వ్యాధి నిపుణులు పి.నజీర్, సర్జన్ డాక్టర్. సంజీవనిలు పాల్గొని 75 మంది రోగులకు వైద్య చికిత్సలను అందించారు. ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ నజీర్ ను కమిటీ సభ్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజేష్, మనోహర్, వాసవి క్లబ్ ఆసుపత్రి కమిటీ సభ్యులు జయంతి నాగానంద, అంబటి బద్రీనాథ్, కలవల రాధాకృష్ణ, పిన్ను ప్రసాద్, దేవతా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా..**

# ఎం.నరసింహ మూర్తి ఎంపిక



**లేపాక్షి, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
లేపాక్షి మండలంలో గల అర్జెహెచ్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు బద్రి అధ్యర్యంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మెడకుర్తి హరి హాజరయ్యారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మండల కమిటీలు మార్పులు చేర్పులు నిర్ణయించారు. అదేవిధంగా గతంలో మండల ఉపాధ్యక్షులుగా పని చేసినటువంటి ఎం.నరసింహమూర్తిని మండల ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ కోసం, గతంలో కూడా పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డామని ఇప్పుడు మరింత బలంగా పని చేసి మండలంలో పార్టీని బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్ర అధ్యక్షులు స్వామి వీర్రాజు కి జిల్లా అధ్యక్షులు వజ్ర భాస్కర్ రెడ్డికి, మండల ఇన్చార్జ్ మేడకుర్తి హరికి, మండల అధ్యక్షులు బద్రికి ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శివ దత్త, నాయకులు గోవింద్ రెడ్డి, బాబు ప్రసాద్, నీరు ఆంజనేయులు, నాగభూషణం, శంకర్, నాగేంద్ర, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలవెంకటపురంలో ఉచిత వైద్యశిబిరం

**బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :**
మండల పరిధిలోని పాలవెంకటపురం గ్రామంలో శనివారం మండల భారతీయ మానవహక్కుల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు రఘు యాదవ సహకారంతో అనంతపురం కిమ్స్ సవీర డాక్టర్ల అధ్వర్యంలో ఉచిత వైద్యం చేపట్టారు. సుమారు మూడువందల మందికి చికిత్స చేశారు. వీరిలో గుండె సంబంధిత జబ్బు కలిగిన పదకొండు మందిని అనంతపురానికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సవిర డా.నాగరాజు, భారతీయ మానవహక్కుల పరిరక్షణ సమితి జోనల్ ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రజియా బేగం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వరయ్య, మండల అధ్యక్షులు బుడిమేపల్లి అనిల్ సవెర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏళ్ల కల.. నెరవేరిందిలా..!!

- పాతికేళ్ల నిరీక్షణకు తెర
- సర్కిల్ ఆఫీస్ రీ ఎంట్రీ
- ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే
- త్వరలో ముహూర్తం ఖరారు


ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న సర్కిల్ కార్యాలయం

**ముదిగుబ్బ ఫిబ్రవరి 11, మనంన్యూస్ :** ఎన్నో ఏళ్లుగా ముదిగుబ్బ సర్కిల్ కార్యాలయం కోసం ఎదురుచూస్తున్న వేళ రేపో, మాపో తీరినట్లుంది. పాతికేళ్ల నిరీక్షణకు తెర పడే రోజు దగ్గర పడింది. ఇక్కడ ఉన్న సర్కిల్ కార్యాలయాన్ని అప్పటి ప్రజాప్రతినిధులు నల్లమాడకు తరలించిన విషయం విధితమే. అయితే మళ్లీ ముదిగుబ్బకు సర్కిల్ కార్యాలయం రీ ఎంట్రీ ఇవ్వబోతోంది. ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసిన కృషి ఎట్ట కేలకు ఫలించింది. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ముదిగుబ్బ సర్కిల్ కార్యాలయాన్ని మంజూరు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో సుమారు రెండు నెలల కిందటే సర్కిల్ కార్యాలయానికి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నియమితులైన కంబగిరి రాముడు బాధ్యతలను స్వీకరించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ముదిగుబ్బ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఆఫీస్ నిర్వహించడం కష్టతరంగా మారింది. ఈ నేపథ్యంలో కార్యాలయ భవనం కోసం పోలీసు అధికారులు అన్వేషణ సాగించారు. ఎట్టకేలకు దొరిగల్లు రోడ్డులోని ఐకెపికి సంబంధించిన పాడుబడ్డ భవనాన్ని ఎంపిక చేసి వాటిని మరమ్మతులు చేయించారు. అంతకు ముందు అక్కడ మందు బాబులకు అడ్డాగా ఉండేది. దీంతో అక్కడ కంపచెట్లు ఏ పుగా పెరిగి భయానక వాతావరణాన్ని కల్పించేది. అలాంటిది నేడు అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. జేసీబీతో భవనం చుట్టూ వున్న కంపచెట్లను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. గుంతలను పూడ్చి చదును చేయించారు. భవనంలో విద్యుత్ సౌకర్యం కల్పించి, నీటి సౌకర్యం ఏర్పాటు చేసి, రంగులు వేయించారు. కార్యాలయానికి చేరుకునేందుకు తాత్కాలికంగా మట్టి రోడ్డును ఏర్పాటు చేయించారు. ఇలా అన్ని హంగులతో రూపుదిద్దుకుంది. ప్రస్తుతం భవనం కొత్త శోభను సంతరించుకుంది. అన్ని హంగులతో ప్రస్తుతం కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. అయితే కార్యాలయానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడానికి పోలీసు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. రేపో, మాపో ముహూర్తం ఖరారు కానుంది. కార్యాలయం ప్రారంభించినట్లయితే ముదిగుబ్బ సర్కిల్ పరిధిలోకి ముదిగుబ్బతోపాటు పట్నం, తాడిమర్రి స్టేషన్‌లు వస్తాయి. పాలనాపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని ముదిగుబ్బలో కార్యాలయాన్ని స్థాపించడం హర్షించ దగ్గ విషయం. దీంతో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సర్కిల్ కార్యాలయం మళ్లీ తిరిగి ప్రారంభం కానున్నది. గతంలో సర్కిల్ ఆఫీస్‌కు వెళ్లాలంటే ఇక్కడి నుండి 30 కిలోమీటర్ల దూరంలో వున్న నల్లమాడకు వెళ్లాల్సి ఉండేది. అయితే ఇక నుండి ఆ బాధలు తీరినట్లే.

# విజయమే లక్ష్యంగా పనిచేయాలి

- సంక్షేమాన్ని లబ్దిని వివరించి ఫ్యానుకు ఓటు వేసేలా చైతన్య పరచండి
- ప్రతిపక్షాలు, ఎల్లోమీడియాతో మనం యుద్ధం చేస్తున్నాం
- ప్రతిపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- కూడేరు మండల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి దిశానిర్దేశం



**కూడేరు, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘన విజయమే లక్ష్యంగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు కలిసి పని చేయాలని ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కూడేరు శివరావ్ ఫంక్షన్ హాల్లో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్పి ఛైర్ పర్సన్ గిరిజమ్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సీఎం జగన్ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులను ఎంపిక చేశారని, కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి వారి అవసరాలు గురించి తెలుసుకోవాలన్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి పథకాలను ముఖ్యమంత్రి ప్రతినిధులుగా గ్రామీణ ప్రజలకు వివరించి.. వారిని చైతన్యపర్చాల్సిన బాధ్యత మీదేనని చెప్పారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ రాష్ట్రానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన మూడున్నర ఏళ్లలో పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలన్నీ అమలు చేసి చూపించారన్నారు. ఇక ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా మీ పైనే ఉందన్నారు. ఎందుకంటే ఈ సారి జరిగబోయే ఎన్నికల్లో గెలవలేమనే భయం ఇటు తెలుగుదేశం పార్టీలోను అటు వారి అనుకూల ఎల్లోమీడియా లోను ఉన్నదన్నారు. అందుకే ప్రతిపక్షం.. మద్ధతు పార్టీలు, అనుబంధ మీడియాలు నిత్యం మన ప్రభుత్వం పై పచ్చి అబద్దాలు చెబుతూ దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, ఎంపిపి నారాయణ రెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ జల్లిపల్లి దేవేంద్ర, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, జిల్లా నాయకులు తుప్పటి హరీష్, బైరెడ్డి రామచంద్రారెడ్డి, అగ్రి అడ్వైజరి బోర్డు చైర్మన్ నిర్మలమ్మ, పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైస్సార్సీపీ నేతలు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు, వైస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి ఎం.సుచిత్ర ఎంపిక

**- అభినందించిన విద్యార్థి నాయకులు మంజునాథ్, మురళీ క్రిష్ణ**



**ఉరవకొండ, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :** భారతప్రభుత్వం జాతీయ సేవా పథకంలో భాగంగా మార్చి 21 నుండి 27 వరకు కర్నాటక రాష్ట్రంలోని గదగ్ లో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఉరవకొండ కు చెందిన ఎం.సుచిత్ర ఎంపికయ్యారు. అనేక సేవా, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నందుకు ఈ సందర్భంగా వారిని విద్యార్థి నాయకులు మంజునాథ్, మురళీ క్రిష్ణ, వై.భైరవ కుమార్ అభినందనలు తెలియజేశారు.

## లేపాక్షి దేవాలయంలో చండీ హెూమం

**- పాల్గొన్న మాజీ మంత్రి రఘువీరా దంపతులు**



**మడకశిర, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :** లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర వీరభద్ర స్వామి అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చండీ హెూమంలో మాజీ మంత్రి, నీలకంటేశ్వర దేవస్థానములు సేవా ట్రస్ట్ చైర్మన్ రఘువీరారెడ్డి ఆయన సతీమణి సునీతరఘువీర్‌లు పాల్గొని భక్తిశ్రద్దలతో చండీహెూమం నిర్వహించారు. అదేవిదంగా శ్రీవీరభద్రస్వామికి ప్రత్యేక పూజలను జరిపించారు. మహా మంగళ హారతి, తీర్ధ ప్రసాదం స్వీకరించారు. ఆలయ కంటి ఆధ్వర్యంలో రఘువీరా దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి ఎండి వీసీ సజ్జనార్ దంపతులు అధికసంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## డాక్టరేట్ నారాయణ స్వామికి సన్మానం



**ధర్మవరం, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :** అనంతపురం జిల్లా నార్పల మండలం బి.పప్పూరు నివాసి మాల్యవంతం నారాయణ స్వామికి గౌరవ డాక్టరేట్ లభించడంతో శనివారం ఆయనను ధర్మవరం మండలం తుంపర్థి గ్రామంలో సత్కరించారు. ఆయన హార్మోనిస్టుగా, కళాకారుడిగా వాస్తు జ్యోతిష్య శాస్త్రజ్ఞులు, ఆధ్యాత్మిక గురువుగా అందిస్తున్న సేవలను గుర్తించిన ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా సంస్థలు ఇటీవల హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో అవార్డును ప్రధానం చేయడం జరిగింది. తెలంగాణ ఫిలిం ఛాంబర్ అసోషియేషన్ సభ్యులు రామకృష్ణ గౌడ్, స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా వ్యవస్థాపకులు ఆకుల రమేష్‌ల చేతుల మీదుగా నారాయణ స్వామి డాక్టరేట్ అందుకున్నారు. అనంతపురం జిల్లా వ్యక్తికి డాక్టరేట్ లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అనంతపురం జిల్లా కళాకారులు, ఆధ్యాత్మిక గురువులు, శిష్య బృందాలు కలసి ఆయనకు ధర్మవరం మండలం తుంపర్తి గ్రామంలో ఘనంగా సత్కరించారు.

## ఘనంగా తిమ్మారెడ్డి వర్ధంతి

**- నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వ, సీనియర్ జర్నలిస్టులు**



**అనంతపురం, ఫిబ్రవరి 11, మనంన్యూస్ :** రాకెట్ల నారాయణరెడ్డి పెద్ద కుమారుడు జర్నలిస్ట్ యల్లారెడ్డి గారి తిమ్మారెడ్డి 23వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతపురం నగరంలోని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా విశ్వేశ్వరరెడ్డి, ఆయన కుమారుడు ప్రణయ్ రెడ్డి తదితరులు తిమ్మారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరన్న, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రమణ, మునిరత్నం శ్రీనివాసులు, సీనియర్ జర్నలిస్టులు విశ్వనాథ్, ఆజాద్, మల్లికార్జున, సతీష్, డి.రామాంజనేయులు, రేపటి రామాంజనేయులు, తలారి రామాంజనేయులు, అక్బర్, వీరయ్య, నాగరాజు, రాము తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి జర్నలిస్ట్‌గా పని చేసిన కాలంలో ఆయనతో ఉన్న సాన్నిహిత్యాన్ని వారు గుర్తుకు చేసుకున్నారు.